విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా



అర్హులందరికీ ఇంటి స్థలం, ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇల్లు కూడా నిర్మించి ఇవ్వాలనే దృఢ సంకల్పంతో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెంకటాచలం సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని నిరు పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తున్నట్లు చెప్పారు. వెంకటాచలంలోని జగనన్న లేఅవుట్ లో సుమా రు 300 ఇళ్ల నిర్మాణాలకు అధికారులు మంజూరు ఉత్తర్వులు ఇచ్చా రన్నారు. గతంలో ఎక్కడో ఒక సభపెట్టి పట్టాలు ఇచ్చి వెళ్లిపోయే వారని, ఆ పట్టాలు తీసుకుని స్థలాలు కనిపించక పేదలు ఇప్పటికీ తిరుగుతున్నారని, ఇలాంటి విధానానికి స్వస్తి పలుకుతూ ఒక లేఅవుట్ ఏర్పాటు చేసి పేదలను తీసుకెళ్లి ప్లాట్లు చూపించ దంతో పాటు, ఇల్లు నిర్మించుకునేలా వినూత్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. లే అవుట్లలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ, లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకునేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అందజేస్తున్న రూ.1.80 లక్షలతో పాటు అదనంగా మరో 15 వేల రూపాయలు సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. పేదలందరూ ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్లాట్లు మంజూరైన

లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుస్మిత, తహశీల్దార్ నాగరాజు, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక ప్రజా ప్రతి నిధులు గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మంత్రి కాకానిని కలిసిన దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు గా నియమితులైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మం లో వారి వెంట పిఎసిఎస్ ఛైర్మెన్ రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి , కోవూరు ఏఎంసి ఛైర్మెన్ నిలపరెడ్డి హరిప్రసాద్ రెడ్డి, కోవూరు వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి ,కోవూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు కెత మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఉగాధికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - నెల్లూరు : జిల్లాలో ఇల్లు లేని పేదవారు ఉండకూడదనే బృహత్తర లక్ష్యంతో పనిచేస్తున్నామని కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని కట్టుబడివారిపాలెం జగనన్న కాలనీల్లో నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయుటకు ప్రతి శనివారం హౌసింగ్ డే గా నిర్ణయించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. సచివాలయ స్థాయి లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ నుండి జిల్లా స్థాయి అధికారి, ప్రత్యేక అధికారుల వరకు గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అధికారులందరూ పాల్గొని పనులు వేగవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తూ ఎటువంటి పెండింగు లేకుండా చూస్తున్నామన్నారు. గృహ నిర్మాణానికి వడ్డీలేని రుణాన్ని అందిస్తున్నామన్నారు. పేద ఎస్ టి కుటుంబాలకు సి యస్ ఆర్ నిధుల నుండి అదనపు నగదు కూడా మంజూరు చేస్తున్నా మన్నారు. ఈ సౌకర్యాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని ఇళ్లు పూర్తి చేసుకోవాలన్నారు. కొత్తగా నుడా పరిధిలోకి వచ్చిన వారికి కూడా ఇళ్ళు మంజూరు చేశామని, ఇప్పటివరకు జిల్లాలో 63 వేల మందికి ఇళ్లు మంజూరు చేసామన్నారు. ఇంకా ఎవరైనా ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తా మన్నారు. ఇళ్లు నిర్మాణం పూర్తయిన వెంటనే ఆయా కాలనీలలో అంతర్గత మౌలిక వసతులు కల్పిస్తా మన్నారు. రాబోవు ఉగాది నాటికి గృహప్రవేశం చేయడానికి లబ్ధిదారులకు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి సుధాకర్, బుచ్చి నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో నరసింహారావు, తహశీల్దార్ పద్మజ ఉన్నారు.

నేడు లింగసముద్రంలో అన్నదానం

విశాలాంధ్ర - లింగసముద్రం: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామంలో కోటయ్య తాత సమాధి దగ్గర బుధవారం సాయంత్రం 7 గంటలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు వేముల గోపాల్ రావు మంగళ వారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందు బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేయాలని భావించి నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల సాయంత్రం 7గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు టిడిపి ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షుడు ఇంటూరి.రాజేష్, కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం తదితరులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన సీనియర్ టిడిపి నాయకులు,టిడిపికి చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గోపాల్ రావు వెంట మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగా రావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి.సురేష్ యాదవ్, మండల టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు అడపా నరసయ్య నాయుడు, బిసి నాయకులు మల్లికార్జున తదితరులు ఉన్నారు.

గ్రామ సచివాలయాల సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గ్రామ సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలు మరింత పారదర్శకంగా ప్రజలు సంతృప్తి చెందేలా అందించుటకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ చక్రధర్ బాబు అన్నారు. మంగళవారం బుచ్చిరెడ్డిపాలెం పట్టణ సచివాలయం, బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని మునుల పూడి గ్రామ సచివాలయం ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జగనన్న తోడు పథకం లబ్ధిదారులు గురించి విచా రించారు. తీసుకున్న రుణాలు సరైన విధంగా ఉపయోగించుకునే విధంగా లబ్ధిదారు లకు అవగాహన కలిగించాలన్నారు. గృహ నిర్మాణానికి రుణాలు తీసుకున్న వారు ఇంటి నిర్మాణానికే ఉపయోగించుకునే విధంగా చేసి, ఆయా లబ్ధిదారులు సొంత ఇంటి దారులయ్యే విధంగా సచివాలయ సిబ్బంది కృషి చేయా లన్నారు. ఈ క్రాప్ నమోదు గురించి విచారించారు. ప్రతి రోజు సచివాలయం లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై తగు రీతిగా స్పందించి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో నరసింహారావు, తహశీల్దార్ పద్మజ, మునులపూడి గ్రామ సర్పంచ్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు.. భూ రక్ష పథకంపై రీ సర్వే

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని అక్కంపేట గ్రామ పంచాయతీలో స్వామిత్వ రీ సర్వే రెండవ రోజు నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం ద్వారా గ్రామ పంచాయతీ లోని గ్రామ కంఠంలో గల ప్రతి ఇంటిని రీ సర్వే చేసి హక్కు పత్రం ఇచ్చేందుకు మంగళవారం రీ సర్వే నిర్వహించారు. ఈ సర్వేను మండల విస్తరణ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య పరిశీలించారు. వారితో కలిసి టేపు పెట్టి కొలతలు తీశారు. కొలతలు తీసే రోవర్ను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి రెండు రోజుల వ్యవధిలో రీసర్వే పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ రీ సర్వేలో పంచాయతీ కార్యదర్శులు సుమంతి, అంకబాబు ,సర్వేయర్లు వెంకమ్మ ,మధు ,రాజశేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మణికంఠ ,డిజిటల్ అసిస్టెంట్ సునీల్ పాల్గొన్నారు. మహిళా పోలీస్, వాలంటీర్లు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35 వ డివిజన్ లేక్యూ కాలనీలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గులు పోటీల విజేతలకు మంగళవారం రాత్రి బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మేయర్ పోట్లూరు స్రవంతి తదితరులు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి సంప్ర దాయాలకు అనుగుణంగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయ టం అభినందనీయమని ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి పేర్కొ న్నారు. మొదటి బహుమతిగా గ్రైండర్ ద్వితీయ బహుమతిగా మిక్సీ, మూడో బహుమతిగా కుక్కర్ లను ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి, వైసీపీ 35వ డివిజన్ ఇంచార్జ్ శరత్ చంద్ర, జయవర్ధన్, రంజిత్, రఫీ, అల్తాఫ్, బాబి పాల్గొన్నారు.

వ్యక్తిగత కారణాలతో రాజీనామా సురా శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు: 2013 నుండి వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా పనిచేస్తున్న సురా శ్రీనివాసులు రెడ్డి మంగళవారం ఆయన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2013 నుండి అఖిలపక్షం సహకారంతో 10 సంవత్సరాల పాటు బ్యాంకు చైర్మన్గా పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ బ్యాంకు చైర్మన్‌గా కొనసాగానన్నారు. గత మూడు సంవత్సరాలుగా త్రిసభ్య కమిటీలో చైర్మన్ గా బాధ్యత నిర్వహిస్తున్నానన్నారు. తాను బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి ఇప్పటివరకు 20 కోట్లకు పైగా బ్యాంక్ ఆదాయంలో నిలిపామన్నారు. బ్యాంకులో ఖాతాదారులుగా ఉన్న ఏ ఒక్క రైతుకు రుణాల ఆపిన దాఖలాలు లేవన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రుణాలు అందించామన్నారు. తాను బ్యాంకు చైర్మన్‌గా చేయడానికి స్థానికంగా అఖిలపక్ష నాయకులు కోవూరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఎంతో సహక రించారన్నారు. వారి సహకారం లేనిదే ఇంతకాలం తాను బ్యాంకు చైర్మన్‌ను చేసి ఉండేవాడిని కాదని పేర్కొన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బ్యాంకులో ఎటువంటి అవకతవకలు జరగలేదని పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి అడుగుజాడల్లో ఇకపై నడుస్తానన్నారు. పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. బ్యాంకును అనేక రకాలుగా అభివృద్ధి చేశా మన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం

విశాలాంధ్ర - నెల్లూరు: కొడవలూరు మండల పరిషత్ కార్యా లయంలో మంగళవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యంపిడి ఓ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

9 మంది సిబ్బందికి మెమోలు జారీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న 9 మంది సిబ్బందికి మునిసిపల్ కమిషనర్ శివారెడ్డి మంగళవారం మెమో జారీ చేశారు. విధులలో భాగంగా పట్టణ పరిధిలో 6, 7 సచి వాలయాలను తనిఖీ చేసిన ఆయన సిబ్బంది డ్రెస్ కోడ్ పాటించక పోవడం, నిర్లక్ష ధోరణి వ్యవహరించడంతో మెమో జారీ చేశారు. ప్రతి ఒక్కరూ విధుల్లో డ్రెస్ కోడ్ పాటించాలని తెలిపారు.

విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలపై 19 నుండి ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 2023-24 వ ఆర్థిక సంవత్సరానికి గాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఆన్ లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ ఆన్ లైన్ విధానంలో జిల్లాలోని అన్ని ఆపరేషన్ డివిజన్ కార్యాలయలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు టౌన్ డివిజన్, నెల్లూరు రూరల్ డివిజన్ లకు సంబంధించి విద్యుత్ భవన్ లో జరుగుతుందని నాయుడుపేట డివిజన్ కు సంబంధించి నాయుడుపేట డివిజన్ కార్యా లయంలో గూడూరు డివిజన్ కు సంబంధించి గూడూరు డివిజన్ కార్యాలయంలో, ఆత్మకూరు కు సంబంధించి ఆత్మకూరు డివిజన్ కార్యాలయంలో మరియు కావలి డివిజన్ కు సంబంధించి కావలి డివిజన్ కార్యాలయంలో ఈ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎవరైనా ఈ ప్రజాభిప్రాయ సేకరణ కు పాల్గొనదలసిన వారు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులరిటీ కమిషన్ వెబ్ సైట్ లో వారి పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం

మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు జరుగు తుందని ఎస్.ఈ. తెలిపారు. ఏర్పాట్లు ఎలా చేశారో తెలుసుకొనేందుకు ఏపిఈఆర్సి ఛైర్మెన్ జస్టిస్ నాగార్జున రెడ్డి మంగళవారం అధికారులతో ట్రయిల్ రన్ నిర్వహించడం జరిగింది .ఈ ట్రయిల్ రన్ కు నెల్లూరు లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ టెక్నికల్ సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు చక్కగా ఏర్పాటు చేశారని డిస్కమ్ పరిధిలోని అన్ని డివిజన్ కార్యాలయాలలో ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి, బాల చంద్ర సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, సునీల్, అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్స్, టెలికాం సిబ్బంది పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్‌కు పెన్షన్ రివిజన్ అమలు చేయాలి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ఆలిండియా బి.ఎస్.ఎన్.ఎల్ పెన్షనర్సు వెల్ఫేర్ అసోసియేషన్ (ఏ.ఐ.బి.ఎస్.ఎన్.ఎల్. -పి.డబ్ల్యు .ఏ) కేంద్రం పిలుపు మేరకు రెండురోజుల నిరసన కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బి.ఎస్.ఎన్.ఎల్ .జి.యం.టి.డి ఆఫీసు ఆవరణంలో నిరసన జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఆర్గనేజింగ్ కార్యదర్శి పి.జిలానీ ఖాన్ జిల్లా కార్యదర్శి కె.సూర్యనారాయణ మాట్లాడుతూ బి.ఎస్. ఎన్.ఎల్ పెన్షనర్సుకు పెన్షన్ రివిజన్ అమలు కాకుండా జాప్యం చేస్తున్న డి.ఓ.టి నిరంకుశ ధోరణి కి వ్యతిరేకంగా రెండు రోజులుగా దేశ వ్యాప్తంగా పెన్షనర్సు చేస్తున్న పోరాటానికి మంచి స్పందన వస్తోందని , సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం ఆపేదిలేదని, ప్రధానంగా తేదీకి ముందు తర్వాత రిటైరైన బి.ఎస్.ఎన్.ఎల్ పెన్షనర్లందరికి ఏడవ వేతన సవరణ ప్రకారం అమలు పరచాలన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్ వేతన సవరణకు ,బి.ఎస్.ఎన్.ఎల్ పెన్షను రివిజనుకు సంబంధం లేకుండా విడదీ యాలని, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు జీతాలు బిఎస్ఎన్ఎల్ చెల్లిస్తుంది,

కానీ బిఎస్ఎన్ఎల్ లో పనిచేసి రిటైరైన పింఛను దారులకు పెన్షను కేంద్ర ప్రభుత్వం కన్సోలిడేటెడ్ ఫండ్ నుండి చెల్లిస్తుంది. బి.ఎస్.ఎన్.ఎల్ పెన్షనర్లకు కేంద్రప్రభుత్వ విధానాలతో నే పెన్షను సవ రణలు కూడా చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ ఎన్ఎల్.పి. డబ్ల్యు.ఏ మాజీ జిల్లా జిల్లా కార్యదర్శి మహబూబ్ పీరా, జిల్లా ఉపాధ్యక్షులు చాందు సాహెబ్ , అధిక సంఖ్యలో పెన్షనర్సు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - నెల్లూరు: విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర ఏకాంబరం విశ్వనాథం, పార్టీ నాయకులు మన్నం అయ్యపనాయుడు, లింగసముద్రం మండల తెలుగు రైతు అధ్యక్షుడు మద్దెల రామారావు, వలేటివారిపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి లింగాబత్తిన మాల్యాద్రి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్ పాల్గొన్నారు.

లీజుకు ఆర్టీసీ స్థలాలు

విశాలాంధ్ర - కావలి : డిపో పరిధి లోని ఉలవపాడు బస్టాండ్ ముందు గల ఖాళీ స్థలమును 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతి పాదికన కేటాయించేందుకు టెండని ర్లను పిలుస్తున్నట్లు ఏపిఎస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఆసక్తి కల వారు ఫిబ్రవరి 2వ తేదీ లోగా టెండర్ ఫారాలను కొనుగోలు చేయా లని, 3వ తేదీ నెల్లూరు లోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో టెండర్ దాఖలు చేయాలని వివరించారు. సదరు స్థలంలో ఏ వ్యాపారం ఐనా చేయవచ్చని, సబ్ లీజ్ కు కూడా ఇచ్చుకోనవచ్చని డియం శ్రీనివాసులు అన్నారు. ఇతర వివరాలకు, టెండరు ఫారాలకు సమీప డిపో లో సంప్రదించాలని కోరారు.

వవ్వేరు బ్యాంకు చైర్మన్ సురా రాజీనామా

విశాలాంధ్ర-నెల్లూరు: 2013 నుండి వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా పనిచేస్తున్న సురా శ్రీనివాసులు రెడ్డి మంగళవారం ఆయన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2013 నుండి అఖిలపక్షం సహకారంతో 10 సంవత్సరాల పాటు బ్యాంకు చైర్మన్‌గా పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ బ్యాంకు చైర్మన్‌గా కొనసాగా నన్నారు. గత మూడు సంవత్సరాలుగా త్రిసభ్య కమిటీలో చైర్మన్ గా బాధ్యత నిర్వహిస్తున్న అన్నారు. తాను బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు 20 కోట్లకు పైగా బ్యాంక్ ఆదాయంలో నిలపడం జరిగిందన్నారు. బ్యాంకులో ఖాతాదారులుగా ఉన్న ఏ ఒక్క రైతుకు రుణాల ఆపిన దాఖలాలు లేవన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రుణాలు అందించామన్నారు. తాను బ్యాంకు చైర్మన్గా చేయడానికి స్థానికంగా అఖిలపక్ష నాయకులు కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఎంతో సహకరించారన్నారు. వారి సహకారం లేనిదే ఇంతకాలం తాను బ్యాంకు చైర్మన్‌గా చేసి ఉండేవాడిని కాదని పేర్కొన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బ్యాంకులో ఎటువంటి అవక తవకలు జరగలేదని పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి అడుగుజాడల్లో ఇకపై నడుస్తానన్నారు. పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. బ్యాంకు ను అనేక రకాలుగా అభివృద్ధి చేయడం మరువలేనిదన్నారు.

లెజెండరీ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

నెల్లూరు రూరల్ క్లస్టర్ ఇన్‌చార్జిలకు అజీజ్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు రూరర్ నియోజకవర్గం క్లస్టర్ ఇన్చార్జిలతో మంగళవారం నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేయాలని ప్రతి డివిజన్ నుంచి అధిక శాతంలో రక్తదానం చేయాలని క్లస్టర్ ఇంచార్జిలకు సూచించారు. ప్రతి డివిజన్లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని వీలైన ప్రతి చోట అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉదయం తొమ్మిది గంటల నుంచి జిల్లా టిడిపి కార్యా లయంలో రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత వహిస్తూ తమ బంధువులను స్నేహితులను రక్తదానం చేసే విధంగా ప్రేరేపించాలని ప్రజలకు తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జిలు జెన్నీ రమణయ్య, శైలేంద్ర బాబు, సురేంద్ర బాబు, పెంచల్ నాయుడు, మేకల నరేంద్ర రెడ్డి, సాబీర్ ఖాన్, కంటే సాయి బాబా, జలదంకి సుధాకర్, శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు.

పలు విషయాలపై వైసీపీ నాయకుల చర్చ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లో ని వెపినాపి వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకు లు, మాజీ ఏఎంసి చైర్మన్ పాపకన్ను మధు రెడ్డి తోటలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, అతని కుమారుడు ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి, స్టేట్ కమ్యూనిటీ చైల్డ్ డెవలప్‌మెంట్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెం కటగిరి సమన్వయకర్త, వెంకటగిరి ఇన్‌చార్జ్ నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగా మురళీధర్ మంగళవారం కలిసి పలు రాజకీయ విషయాలపై చర్చించారు. వీరితో పాటు మండల వైసిపి నాయకులు దందోలు నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కోర్సు సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర - కావలి: ప్రియదర్శిని మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి ఆధ్వర్యంలో నెల్లూరు నెహ్రూ యువ కేంద్ర సహకారంతో 2021-22 సంవత్సరానికి సంబంధించి కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసుకున్న 20 మందికి మంగళవారం సర్టిఫికేట్లు అంద జేశారు. పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్ ఆఫీస్, డిటిపి కోర్సులు పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాష మాట్లాడుతూ ప్రియదర్శిని మహిళామండలి అధ్యక్షు రాలు ఖాదర్ బి ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని, అలాగే నెహ్రూ యువ కేంద్ర ద్వారా ఈ ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసి, వారికి శిక్షణఇచ్చి ఈ రోజు నిరుద్యోగ, యువతీ యువకులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం హర్షనీ యమన్నారు. ఇంటర్వ్యూల సమయంలో ఈ సర్టిఫికెట్ లు ఎంతో ఉపయోగ పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళామండలి అధ్యక్షు రాలు ఖాదర్ బి, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్, అలీం అహమ్మద్, హ్యాపీ స్వచ్ఛంద సంస్థ ఘని బాష, ఎంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఫీ అహమ్మద్, జాగో స్వచ్ఛంద సంస్థ జమీర్, గుడ్ మెన్ చారిటబుల్ ట్రస్ట్ బ్రహ్మయ్య, టైమ్ టూ హెల్ప్ సంస్థ రమేష్ పాల్గొన్నారు.

గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -ముత్తుకూరు: శంభు కార్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ యాజమాన్యం పైనా పురం గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించా లని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్ ప్రాజెక్టు అధికారులను కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ పైనాపురం గ్రామస్తులు ప్రాజెక్టు వద్ద వారం రోజులు పాటు నిరవధిక ధర్నా చేస్తున్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి పలుమార్లు శివప్రసాద్ చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. మంగళవారం ధర్మ శిబిరం వద్ద వారికి మద్దతుగా ఆయన కూర్చున్న అనంతరం ప్రాజెక్టు అధికారులు ధర్నా శిబిరం వద్దకు చేరుకున్నారు. దీంతో ప్రాజెక్టు యాజమాన్యంతో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న 16 ఎకరాలకు సంబంధించి పరిహారం చెల్లించాలని, ప్రాజెక్టు నుండి విలువడే కాలుష్యం బాధిత గ్రామం కనుక ప్రతి కుటుంబానికి ప్యాకేజీ ఇవ్వాలని, అలాగే గ్రామంలోని హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరంతరం గ్రామస్తులకు వచ్చే వ్యాధులు నయం చేయాలని ఆయన ప్రాజెక్ట్ అధికారులను కోరారు. అనంతరం ప్రాజెక్టు అధికారులకు డిమాండ్లతో కూడినెంత పత్రం అందజేశారు. వారం రోజులు సమయంఇవ్వాలని, ప్రాజెక్టు యాజమాన్యంతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రాజెక్ట్ అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ధర్నా శిబిరాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శివ, సర్పంచ్ విజయకుమార్, గ్రామస్తులు రఘురాం, నరసింహం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



పేదవారులేని జిల్లాగా నెల్లూరు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ఇల్లు లేని పేద వారు ఉండ కూడదనే బృహత్తర లక్ష్యంతో పనిచేస్తున్నా మని కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని కట్టుబడివారిపాలెం జగనన్న కాలనీల్లో నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి శనివారం హౌసింగ్ డే గా నిర్ణయించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. సచివాలయ స్థాయిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ నుండి జిల్లా స్థాయి అధికారి, ప్రత్యేక అధికారుల వరకు గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అధికారులందరూ పాల్గొని పనులు వేగవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తూ ఎటువంటి పెండింగు లేకుండా చూస్తున్నామన్నారు. గృహ నిర్మాణానికి వడ్డీలేని రుణాన్ని అందిస్తున్నామన్నారు. పేద ఎస్ టి కుటుంబాలకు సియస్ఆర్ నిధుల నుండి అదనపు నగదు కూడా మంజూరు చేస్తున్నామన్నారు. ఈ సౌకర్యాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని ఇళ్లు పూర్తి చేసుకోవాలన్నారు. కొత్తగా నుడా పరిధిలోకి వచ్చిన వారికి కూడా ఇళ్ళు మంజూరు చేశామని, ఇప్పటివరకు జిల్లాలో 63 వేల మందికి ఇళ్లు మంజూరు చేసామన్నారు. ఇంకా ఎవరైనా ఇంటి కొరకు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామన్నారు. ఇళ్లు నిర్మాణం పూర్తయిన వెంటనే ఆయా కాలనీలలో అంతర్గత మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రాబోవు ఉగాది నాటికి గృహప్రవేశం చేయడానికి లబ్ధిదారు లకు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట నియోజక వర్గ ప్రత్యేక అధికారి సుధాకర్, బుచ్చి నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో నరసింహారావు, తహశీల్దార్ పద్మజ ఉన్నారు.

బోరు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని కొండ సముద్రం గ్రామంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజల ఇబ్బందిని పరిష్కరించే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ మన్నం వెంగమ్మ కొండసముద్రం లో ఉన్న బోరుకు మరమ్మతులు చేయించారు. గతంలో కూడా గ్రామం లో నిరంతరం పర్యవేక్షిస్తూ వీధి దీపాలు మరమ్మతులు, మురుగునీటి కాల్వల పరి శుభ్రత, గ్రామంలో బ్లీచింగ్ చల్లించుట తదితర అంశాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికి కప్పు డు పరిష్కరిస్తూ సర్పంచ్ మన్నం వెంగమ్మ ముందుకు సాగుతూ అందరి అభిమానాన్ని పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నం వెంగమ్మ, నాయకులు మన్నం వెంకట రమేష్ తో పాటు బోర్ మెకానిక్ బ్రహ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్కను తొలగించి రక్షించండి..

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉదయగిరి గ్రామ మొదట్లో ఉన్న ఆనకట్ట నీటిలో గుర్రపు డెక్క నాచును తొలగించి గ్రామస్తులకు ఆరోగ్య పరిరక్షణ కల్పిం చాలని సామాజిక కార్యకర్త ఫయాజ్ కలెక్టరు కు వినతిపత్రం అందించారు. ఉదయగిరి గ్రామ ఆనకట్టలో నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. ఈ నీటిని ఉదయగిరి వాసులకు రక్షిత నీటి పథకం ద్వారా అందిస్తున్నారు. అయితే గత కొన్నేళ్లుగా ఈ నీటిపై దట్టమైన గుర్రపు డెక్క నాచు పేరుకు పోయింది. దీనివల్ల దోమలు విపరీతంగా ప్రబలి గ్రామస్తులను చాలా ఇబ్బంది పెడుతున్నాయి. అంతే కాకుండా చాలా రోగాలు, జ్వరాలు దీని వల్ల వ్యాపిస్తున్నాయి. ఈ నీటి నుంచి విపరీతమైన దుర్వాసన కూడా వస్తోంది. దీని వల్ల కూడా చాలా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ విషయమై గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. తమరైన జోక్యం చేసుకొని తక్షణం ఈ గుర్రపు డెక్క నాచును తొలగించి, గ్రామస్తులకు ఆరోగ్య పరిరక్షణ కల్పించాలని కోరారు.

తెప్పోత్సవంలో ఎమ్మెల్యే అనీల్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని మైపాడు గేటు సెంటర్‌లోని జాఫర్ సాహెబ్ కాలువ వద్ద శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి స్వామి దేవస్థాన తెప్పోత్సవ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే డాక్టర్ పి. అనీల్ కుమార్, జెడ్.పి. చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించి, తెప్పోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ భగవం తుని ఆశీస్సులతో సుఖసంతోషాలు, అష్ట అయిశ్వర్యాలతో వుండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, ఆలయ చైర్మన్ వంగాల శ్రీనివాసులురెడ్డి, కార్పొరేటర్లు పోలంరెడ్డి లక్ష్మీ ప్రత్యూష, సంక్రాంతి అశ్విని, ఓబిలి రవిచంద్ర, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జనసేన ఫెక్సీల చించివేత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా సైదాపురం మండలం లోని రాగన రామాపురం జనసేన శ్రేణులు అభిమానులతో సంక్రాంతికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సోమవారం సాయంత్రం 6 గంటల తరువాత గుర్తు తెలియని దుండగులు ఫ్లెక్స్ ను చించి వేశారు. దీంతో సైదాపురం మండలం రాగన రామాపురం జనసేన శ్రేణుల్లో ఆవేదన ఆందోళన గురి చేసింది. ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులపైకఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండు చేశారు.

ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా కృష్ణపట్నం వాసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో విజిలెన్స్ కమిషన్ కార్యా లయంలో సెక్షన్ ఆఫీసర్ గా పని చేస్తున్న కృష్ణపట్నం వాసి శింగమాల సుబ్రహ్మణ్యం కు మంగళవారం ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా పదోన్నతి లభించింది. దీంతో ఆయనను అదే శాఖలో ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషన్ కార్యాలయంలోనే ప్రభుత్వ సహాయ కార్యదర్శిగా నియమితులయ్యారు. దీంతో శింగమాల సుబ్రహ్మణ్యం కు పదోన్నతి లభించడంపై మిత్రులు కృష్ణపట్నం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరులోని కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్, కృపాధరణ మినిస్ట్రీస్ ఆధ్వర్యం లో మూడు రోజుల పాటు పేదలకు దుప్పట్లు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. అరిగపూడి విజ య కుమార్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్, కృపాధరణ మినిస్ట్రీస్ సంస్థల సభ్యులు నెల్లూరు నగరంలోని కన్నా వంతెన నుంచి రైల్వే స్టేషన్ , ఏబీఎం కాంపౌండ్, ఆత్మకూరు బస్టాండ్, సుబేదారి పేట, వి ఆర్ సి సెంటర్, బొల్లినేని హాస్పిటల్ సెంటర్, హరినాథపురం, రామలింగాపురం, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, కొండా యపాలెం గేట్ సెంటర్, రాజరాజేశ్వరీ గుడి వద్ద, వేదాయపాలెం, అయ్యప్ప గుడి ప్రాంతం తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిద్రిస్తున్న చలికి వణుకుతున్న నిరుపేదలకు దుప్పట్లు అందజేశారు. దుప్పట్ల తో పాటు పది రూపాయల నోటును కూడా వారికి అందజేశారు. సుమారు 300 మందికి దుప్పట్లు అందజేసినట్లు కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు కేత సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో కృపానిధి, కేత సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి క్రీడల పోటీలు

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీలోని కుమ్మర వీధిలో మంగళ వారం సంక్రాంతి శోభ సంతరిం చు కుంది. రాగాల పావని చారిట బుల్ ట్రస్ట్ నిర్వాహకుడు బోగిరి ప్రభాకర్ స్థానిక యువత ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సంక్రాంతి పండగను పురస్క రించుకొని స్థానిక మహిళలు పిల్లలు పెద్దలకు అనేక రకాలైన క్రీడల పోటీలు నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహి ళ లకు నిర్వహించిన రంగ వల్లుల పోటీలతో గ్రామంలో సంక్రాం తి శోభ సంత రించు కుంది. అనం తరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజే శారు.

గిరిజన మహిళా సర్పంచ్ కి కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వరా?

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: 'గిరిజన మహిళా సర్పంచ్ కి కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వరా? ఇంత అన్యాయమా? పంచాయతీ కార్యదర్శి నరసింహులు ను వెంటనే సస్పెండ్ చేయాలి.. అప్పారావుపాళెం గిరిజన మహిళా సర్పంచ్ ను వేధింపు లకు గురి చేసిన వారిని వెంటనే అరెస్టుచేయాలి..ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులను కూడా నిందితులుగా చేర్చాలి..' అని ఎపి యానాదుల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులో సర్పంచ్ సోమా కుమారితో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎపి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కెసి పెంచలయ్య డిమాండ్ చేశారు. జిలా ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం సర్పంచ్ సోమా కుమారిని స్థానిక నాయకులు, కొందరు అధికారులు వేధింపులకు గురి చేస్తూ, ఆమెకు కేటాయించిన కార్యాలయంలో కనీసం కుర్చీ కూడా ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారన్నారు. దీనిపై సర్పంచ్ ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా,ఎంపీపీ ఎంపీడీవో లను తప్పించి కేసు నమోదు చేశారన్నారు. దీన్ని యానాదుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. సర్పంచ్ కు జరిగిన అవమానం, వేధింపులపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాపూరు కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పుత్తూరు శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులు చెంబేటి ఉష, ఇండ్ల రమ్య, యల్లంపల్లి రమేష్, తిరివీధుల సతీష్, ఏకోల్లు వేణు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరి లో పంచాయతి రూములు దగ్గర యాసిన్ స్టూడి యో అధినేత ఎస్. కె ఖజారసూల్ జ్ఞాపకార్థం ఆయ న స్నేహితులు జై గౌడ్ మండల గౌడ్ అధ్యక్షు లు పంది మాల్యాద్రి గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు కలిగిరి పంచాయతి సర్పంచ్ రాగి దివ్య చేతుల మీదగా 35మందికి దుప్పట్లు, బిస్కెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సచివాలయం కన్వీనర్ గంజాం పోలయ్య, జిలాని, మహేష్, మస్తాన్, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - లింగ సముద్రం: గ్రామాలలో భూముల వివరాలను పూర్తి స్థాయిలో తెలుసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూము ల రీ సర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ ఉద్యోగు లు సక్రమంగా చేపట్టాలని లింగ సముద్రం మండల తహశీల్దార్ ఎం వి.కే. సుధాకర్ రావు అన్నారు. మంగళ వారం లింగ సముద్రం మండలం లోని తిమ్మారెడ్డి పాలెం గ్రామంలో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని డ్రోన్ విమానం సహకారంతో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుధాకర్ రావు మాట్లాడుతూ గ్రామాలలో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేం దుకు ఉద్యోగులు అందరూ కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా భూముల రీ సర్వే కార్యక్రమంలో పట్టాదారునికి అన్ని విధాలా న్యాయం జరగాలని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన, ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి తమకు పూర్తి స్థాయిలో నివేది కను సమర్పించాలని ఆయన రెవెన్యూ ఉద్యోగులను ఆదేశించారు. భూముల రీ సర్వేలో విఆర్వో లు, గ్రామ సర్వేయర్లు సమ న్వయంతో కలిసి పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని తహశీల్దార్ సుధాకర్ రావు రెవెన్యూ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. భూముల రీ సర్వే కార్యక్రమంలో లింగసముద్రం ఆర్. ఐ. మద్దిరాల.హనుమాయమ్మ , సర్పంచ్ కేసంరెడ్డి, పద్మావతి, ఎంపిటిసి దగ్గు. వెంకటేశ్వర్లు, విఆర్వో బ్రహ్మయ్య, గ్రామ సచివాలయం కార్యదర్శి, గ్రామ సచివాలయం సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లను సన్మానించిన మాల్యాద్రి గౌడ్

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్ర మైన కలిగిరిలో ఆర్అండ్‌బి బంగ్లాలో సచివాలయం -2 లో పని చేస్తున్న వాలంటీర్లు పవన్, గౌస్ పీర్, ఇజ్రాయల్ ను , సచివాలయం కన్వీనర్ గా నియమితులైన గంజాం పోలయ్యను జై గౌడ్ మండల గౌడ్ అధ్యక్షులు, పంది మాల్యాద్రి గౌడ్ ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆ నలుగురిని ఘనంగా శాలువాతో సన్మానించి గిఫ్ట్ ప్రదానం చేశారు. అనంతరం మండల జడ్పీటీసీ పాలూరి మాల్యాద్రి రెడ్డి ని కలిసి సన్మా నించి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిలాని, గౌడ్ మిత్రులు పాల్గొన్నారు.

వివాదాస్పద పంచాయతీ భూమి పంచాయతీ స్వాధీనం

విశాలాంధ్ర వార్త కి స్పందన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం, పంగిలి గ్రామ పంచా యతీ పరిధిలో బి.సి కాలనీలో వివాదాస్పదం లో ప్రభుత్వం మంజూ రు చేసిన కాలనీ ఇళ్ల మధ్యలో లో వున్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన విషయం విశాలాంధ్ర లో వచ్చిన వార్తకు స్పందించి పంగిలి గ్రామ పంచాయతీ సెక్రటరీ కుమార్ స్వామి ఆధ్వర్యంలో స్వాధీనం చేసు కున్నారు. ఈ స్థలంలో ఎవరు ప్రవేశించ కూడదని పంచాయతీ అభివృద్ధి కోసం ఈ స్థలాన్ని దేనికి కేటా యించాలో నిర్ణయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రమణమ్మ మాట్లాడు తూ గతంలో కూడా సదరు స్థలంలో తాము దైవ కార్యక్రమాలు చేసు కున్నామని, దేవాలయ నిర్మాణానికి కావాలని గ్రామస్థులు అందరూ అదే కోరుకుంటున్నారని తెలి పారు. వీరితో పాటు రెవెన్యూ సెక్రటరి పాల్గొన్నారు.

ఉపాధి పనులు ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఎఎస్‌పేట మండలంలోని చందలూరు పాడులో జరుగు తున్న ఉపాధి హామీలో చేస్తున్నపనులను ఎంపీడీవో ఎం భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళ వారం ఉదయం 8 గంటలకే ఆయన ఫీల్డ్ విజిట్ చేశారు. మస్టర్ వెరిఫికేషన్ చేశారు. పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన ఏర్పాట్లు చూడాలని ఆదేశించారు. అవక తవకలకు ఆస్కారం లేకుండా పనులు చేయించాలని సూచించారు. ఉపాధి పనులకు కూలీలు ఎక్కువమంది వచ్చేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ఇన్చార్జి ఏపిఓ నవీన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ,టెక్నికల్ అసిస్టెంట్ ఉన్నారు.

రాపూరులో గొబ్బెమ్మ నిమజ్జన సంబరాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలో పలు గ్రామాల్లో గొబ్బెమ్మ సంబ రాలు అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వ హించా రు. అందులో భాగంగా రాపూరు మేజర్ పంచాయ తీ లోని మల్లమ్మగుంట లో గొబ్బె మ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం యానాదులు, విచిత్రవేషధారణలతో యా నాదులు మేళంతో, డప్పులు, వివిధ రకాల వాయిద్యాల తో, ఆటపాటలు, నృత్యాలతో రాపూరు పురవీధులలో ఊరేగిస్తూ చెరువు లో నిమజ్జనం చెశారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన విస్తరణాధికారి

విశాలాంధ్ర-రాపూరు: జాతీయ దినపత్రిక విశాలాంధ్ర బడుగు బలహీన వర్గాల, కార్మిక, కర్షక, శ్రామిక నిరు పేదలకు అండగా నిలుస్తూ వారి సమస్యలు పరిష్కారం కోసం అధికారుల ముం దుకు తీసుకెళ్లి పరిష్కరిం చడంలో ఎనలేని కృషి చేసిన జాతీయ దినపత్రిక విశాలాంధ్ర క్యాలెండర్‌ను రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో సిబ్బందితో కలసి పంచాయతీ విస్తరణాధికారి వీర్రాజు అవిష్క రించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ 1952లో ప్రారంభించినప్పటి నుంచి 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని అందరి మన్ననలు పొందుతూ 71వ సంవత్సరంలో విశాలాంధ్ర దినపత్రికని అడుగుపెట్టిందని వీర్రాజు తెలిపారు. అనంతరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర -బిట్రగుంట :బోగోలు మండలం సిద్ధవరం వెంకటేశు పాలెం లోని వెంకటేశు పాలెంలో కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం 77వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ప్రతి ఇంటికి తిరుగుతూ గత మూడు సంవత్స రాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని గురించి వివరించారు. మధ్య మధ్యలో గ్రామస్తులు తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారం విషయమై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంగమ్మ మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది పా ల్గొన్నారు.

జీవితంలో భద్రత ఎంతో అవసరం

-అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజేరావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జీవితంలో ప్రతి రోజు భద్రతగా ఉండాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జి జె రావు వెల్ల డించారు. మంగళవారం సా యంత్రం నిర్వహించిన రో డ్డు భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు భద్రతగా ఉండాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహన ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణం సాగించే వారు సీటు బెల్టు ధరించాలని మద్యం మత్తు పదార్థాలు సేవించకుండా ప్రయాణం సాగించాలని, ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ప్రయాణం సాగిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. పోర్ట్ లో పని చేసే ఉద్యోగులు కార్మికులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భద్రతా చర్యలను పాటించాలని కోరారు. గత వారం రోజులుగా కృష్ణపట్నం పోర్టులో రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు పోర్ట్ కార్మికులు ఉద్యోగులకు పలు రకాలుగా అవగాహన కార్యక్రమాల తోపాటు విద్యార్థులకు ఆన్లైన్ లో భద్రతపై కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో కోఆర్డినేషన్ చేసిన సెక్యూరిటీ విభాగంలో కొందరికి ప్రోత్సాహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్ట్ ఆపరేషన్స్ హెడ్ మోహిత్ సెక్యూరిటీ హెడ్వెంకటేష్ భాస్కరన్, సెక్యూరిటీ డిజిఎం దివ్య ప్రణీత్, మనోహర్ బాబు, వెంకటేశ్వర్లు, సేఫ్టీ హెడ్ రామకృష్ణ షైఫి ,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు రామారావు వర్ధంతికి ప్రత్యేక కార్యక్రమాలు: టిడిపి

విశాలాంధ్ర-రాపూరు: టీడీపీ వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు వర్ధంతి బుధవారం సందర్భంగా రాపూరు టౌన్ లో ఉదయం10 గంటలకు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం నిర్వహిస్తామని, రాపూరు మండలంలోని క్లస్టర్ ఇంఛార్జీ లు,యూనిట్ ఇంఛార్జీలు, తెలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్త లు అధిక సంఖ్యలో పాల్గొని కార్య క్రమంను జయప్రదం చేయాలని కోరుతున్నామని మండల టీడీపీ అధ్య క్షులు దందోలు వేంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు, రాపూరు పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్ తెలిపారు.

ఘనంగా ముగిసిన సంక్రాంతి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాజు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ముద్దులూరు వెంకటరాజు స్మారక సంక్రాంతి క్రీడా పోటీలు ఎంతో ఘనంగా ముగిసాయి. హోరాహోరీగా జరిగిన క్రికెట్ పోటీల్లో చుంచులూరు గ్రీన్ స్టార్స్ జట్టు మొదటి స్థానంతో విన్నర్స్ ట్రోఫీని సాధించగా, రాజుపాలెం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా రాజుపాలెం జట్టుకు చెందిన సురేష్, బెస్ట్ బౌలర్ గా చుంచులూరు జట్టుకు చెందిన షమీర్ ప్రతిభ చూపారు. బాల్ బ్యాడ్మింటన్ లో చుంచులూరు ఏ జట్టు మొదటి స్థానం, చుంచులూరు బి జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. బెస్ట్ ప్లేయర్ గా సుమన్ ఎంపికయ్యారు. అట్టహాసంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రముఖ కార్డియాలజిస్ట్ శ్రీనివాసరాజు, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతి బింబించే పండుగ అని,నేటి సమాజంలో సంప్రదాయాలు,మానవ సంబంధాలు క్రమేణా తగ్గిపోతున్నాయని,వాటిని మరలా పెంపొందించాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి అని,మానసిక శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో

అవసరమని అన్నారు.బిజెపి సీనియ ర్ నాయకులు సుబ్బరాజు మాట్లాడుతూ పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలని,సంక్రాంతి పండు గను అందరూ కలసి పల్లెటూర్ల లో సరదాగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలు ఏర్పాటు చేశామని అన్నారు.ఈ పోటీల నిర్వహణకు సహకరించి న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం క్రికెట్,బాల్ బ్యాడ్మింటన్,రంగవల్లుల పోటీలు,విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు,షటిల్ పోటీలలో విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పార్వతీపురం శ్రీను,సింగర్ రూప బృందం వారిచే ప్రదర్శించిన జానపద పాటలు, నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సుబ్బ రాజు బంధుమిత్రులు,పలు పార్టీల రాజకీయ పార్టీల నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.